News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in


# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in


సంపుటి : 03 | సంచిక :84 | ఖమ్మం | ఆదివారం, మే 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బోర్డర్లో మళ్లీ కాల్పులు



- •పోరును వీడేందుకు తొలుత రెండు దేశాల అంగీకారం
- •డీజీఎంవోల స్థాయి చర్చల్లో నిర్ణయం•అమెరికా సహా పలు దేశాల దౌత్య యత్నాలు సఫలం
- •రాత్రి పొద్దుపోయాక పరిస్థితిలో కొంత మార్పు •డ్రోన్లతో మళ్లీ దాడులకు తెగబడిన పాక్
- •పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, కశ్మీర్‌లలో బ్లాకౌట్ కొనసాగింపు
- •విరమణకు ముందు పాకిస్థాన్‌లో 8 సైనిక స్థావరాల్ని ధ్వంసం చేసిన భారత్
- •డ్రోన్లు, క్షిపణుల్ని విజయవంతంగా అడ్డుకున్న మన సైన్యం
- •కశ్మీర్లో ఏడుగురి మృతి



- •నోటీసులు అందజేస్తే నిర్మాణాలు ఆగిపోతాయా ?
- •మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అంటూ అక్రమ నిర్మాణాలు.
- •జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నది ఎవరు ?
- • గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు.

# నోటీసులు ఇచ్చిన ఆగని జి ప్లస్ త్రీ నిర్మాణం

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 10, కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలంలో నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు నోటీసులు అందజేసినప్పటికీ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ లక్ష్మీదేవి పల్లి పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి ప్రక్కన చాతకొండ రోడ్డులో అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు ఊపందుకున్నాయి. నోటీసులు అందజేశాం అంటూ చేతులు దులుపుకుంటున్న పంచాయతీ అధికారులు. నోటీసులు అందజేస్తే నిర్మాణాలు ఆగిపోతాయా ? అక్రమ నిర్మాణం అని తెలిసి నోటీసులు అందజేసి చేతులు దులుపుకుంటే ఎలా వాటిని ఆపే అధికారం ఎవరికి లేదా ? అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలుస్తూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శి కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలనీ కోరుతున్న ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలు పెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికావచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా నోటీసులు అందజేశాము అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప పనులు ఆపలేకపోతున్నా. పంచాయతీ మండల అధికారులు . ప్రధాన రహదారుల ప్రక్కనే జి ప్లస్ త్రీ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారుల కంటపడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు.



# అందాల పండగ



- •"అరవిరిసిన కన్నులకు అభినయాల వందనం..
- •అతి కోమల అధరాలకు అతి సుందర వందనం..
- •మనసెరిగిన మగువలకు మయూరాల వందనం..
- •అందాలొలికే అతివలకు అతిరథుల వందనం"

- 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఘనంగా శ్రీకారం
- ప్రపంచవ్యాప్తంగా 110 దేశాల నుంచి హాజరు
- వేడుకలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 250 మంది కళాకారులతో కనులపండువగా పేరిణి నృత్యం
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మిస్ వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా
- తెలంగాణ సాంస్కృతిక వైభవం కళ్లకు కట్టేలా ప్రదర్శనలు
- ర్యాంప్‌పై తళుక్కున మెరిసిన సుందరీమణులు

*సాయంకాలం.. చల్లబడుతున్న వాతావరణం.. 110 దేశాలకు చెందిన సుందరీమణులు హొయలుపోతూ సంప్రదాయ వస్త్రధారణతో ర్యాంప్‌పై మెరిశారు. దేవకన్యలను తలపించారు. వారి అందం ముందు విద్యుత్తు ధగధగలు, సంగీత ఝురులు చిన్నబోయాయి.*

అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రపంచ సుందరి పోటీలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మిస్ వరల్డ్ 72వ పోటీల ఆరంభ వేడుకలకు వేదికైంది. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ పోటీలు నిర్వహించడం ఇదే ప్రప్రథమం. వేడుకలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'హైదరాబాద్‌కు స్వాగతం, సుస్వాగతం' అంటూ నిర్వాహకులు అచ్చ తెలుగులో పలకరించారు. రామాచారి శిష్యబృందంలోని 50 మంది గాయనీగాయకులు అందెశ్రీ రచించిన రాష్ట్ర గేయం

వివరాలు 2లో..

# యుద్ధప్రాతిపదికన సీతారామ-సీతమ్మ సాగర్ పనులు

- బహుళార్థ సాధక ప్రాజెక్టు పూర్తికి ప్రత్యేక ప్రణాళిక
- •ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి సమీక్ష



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్మిస్తు న్న సీతారామ-సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు పను లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం సంకల్పిం చింది. ఈ ప్రాజెక్టు పూర్తికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కుని ముందుకు

వివరాలు 2లో..

## మాజీమంత్రి విడదల రజిని

# ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్టు

ఇప్పటికే వరుస కేసులను ఎదుర్కొం టున్న మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత విడదల రజనికి తాజాగా మరో షాక్ తగిలింది. ఆమె ప్రధాన అనుచరు డు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె కారు ఆపి, శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి కారులో ఉన్న శ్రీకాంత్‌ను తీసుకెళ్లడానికి పోలీసులు యత్నించారు. దీంతో పోలీసులకు విడదల రజనికి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

వివరాలు 2లో..



# శంషాబాద్ విమానాశ్రయంపై డ్రోన్లు, పారాగ్లైడర్ల సంచారం నిషేధం

## పరిసర ప్రాంతాల్లో 10 కి.మీ. వరకూ ఆంక్షలు




శంషాబాద్ విమానాశ్రయంపై డ్రోన్లు, పారాగ్లైడర్ల సంచారంపై పోలీసులు నిషేధం విధించారు. శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల వరకూ ఈ ఆంక్షలు వర్తిస్తాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి శనివారం తెలిపారు. ఈ ఆంక్షలను తక్షణం అమలు చేస్తున్నామని, జూన్ 9 వరకూ కొనసాగించనున్నామని వివరించారు. హైదరాబాద్ నుంచి సరిహద్దులోని శ్రీనగర్, అమృత్‌సర్, చండీగఢ్‌లకు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా, ఇండిగో విమాన సర్వీసులను ఆయా సంస్థలు రద్దు చేశాయి. మే 8లోపు టికెట్లు కొనుగోలు చేసిన ప్రయాణికులకు.. నగదు వెనక్కి ఇస్తామని రెండు సంస్థలు ప్రకటించాయి. శనివారం సాయంత్రం

వివరాలు 2లో..

# దేశం కోసం ఏకమవుతాం

- భారత్-పాక్ కాల్పుల విరమణపై సీఎం చంద్రబాబు ఏమన్నారంటే...!
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో సర్వమత సమ్మేళనం
- భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన సీఎం చంద్రబాబు
- "దేశమే ప్రథమం" నినాదంతో సమైక్యంగా ఉండాలని పిలుపు
- ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు సంపూర్ణ మద్దతు
- దేశ సమగ్రత విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని స్పష్టీకరణ

వివరాలు 2లో..




# నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

- జగన్ పాలనలో ప్రజలు గాలికొదిలేశారన్న లోకేశ్
- నా సొంత నిధులతో మంగళగిరికి సాయం చేశానని వెల్లడి
- సొంత డబ్బు కాబట్టే పసుపు రంగు మిషన్లు ఇచ్చానని వివరణ
- ప్రజాధనంతో పథకాలకు పార్టీ రంగులు వేయలేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..



# బోర్డర్లో మళ్లీ కాల్పులు

: భారత్, పాక్ ఉద్రిక్తతలు చల్లారినట్లే చల్లారి మళ్లీ వేడందుకున్నాయి. అమెరికా, మరికొన్ని దేశాల దౌత్యంతో.. రెండుదేశాల అంగీకారంతో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో) స్థాయిలో రెండు దేశాల అధికారుల మధ్య చర్చలు ఫలించాయి. అయితే కాసేపటికే పాకిస్థాన్ మళ్లీ దాడులకు తెగబడింది. సరిహద్దులోని పలు ప్రాంతాలపైకి డ్రోన్లు ప్రయోగించింది. మన సైన్యం వాటిని సమర్థంగా నిలువరించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రం మిస్రీ.. సాయంత్రం 6 గంటల సమయంలో కాల్పుల విరమణపై ప్రకటన చేశారు. రెండు దేశాలు శాంతికి అంగీకరించాయని అంతకుముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం.. భూతల, గగనతల, సాగరజలాల్లో అన్నిరకాల కాల్పులు, సైనిక చర్యలను రెండు దేశాలు నిలిపేస్తాయి. దీనికి పాకిస్థాన్ బేషరతుగా అంగీకరించిందని మిస్రీ తెలిపారు. 'రెండు దేశాల డీజీఎంవోలు శనివారం సాయంత్రం 3.35 గంటల సమయంలో నేరుగా మాట్లాడుకున్నారు. రెండువైపులా అన్నిరకాల సైనిక కార్యకలాపాలను నిలిపేయాలని నిర్ణయించారు. మళ్లీ వారు 12వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు చర్చలు జరుపుతారు' అని వివరించారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఎలాంటి ముందస్తు, తదుపరి షరతులు లేకుండా, ఇతర అంశాలతో ముడిపెట్టకుండా పాక్ అంగీకారం తెలిపిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పాక్ విదేశాంగ మంత్రి ఇశాక్ డార్ కూడా కాల్పుల విరమణను ధ్రువీకరించారు. తాము ఎల్లప్పుడూ ఈ ప్రాంతంలో శాంతి, భద్రతను కోరుకుంటామని స్పష్టంచేశారు. కాల్పుల విరమణ అమల్లోకి రాగానే సరిహద్దులోని చాలా ప్రాంతాల్లో బ్లాకౌట్ ఎత్తేశారు.

### కొద్ది గంటల్లోనే మళ్లీ..

శనివారం రాత్రి మళ్లీ కలకలం రేగింది. జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లు కనిపించాయి. దీంతో గగనతల రక్షణ వ్యవస్థల్ని ఉపయోగించి, వాటిని కూల్చేశారు. శ్రీనగర్‌లో పలుచోట్ల పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అఖ్నూర్, పింజార్, బారాముల్లా, అనంతనాగ్, బట్వారాలలో పాక్ డ్రోన్లను సైన్యం కూల్చేసింది. కాల్పులేమీ జరగలేదు. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చాక శ్రీనగర్‌లో పేలుడు శబ్దాలు వినిపించడంపట్ల ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పాక్ చర్యను తీవ్రంగా ఖండించారు. పాక్ ఉల్లంఘనను కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. ఇది అత్యంత దుర్మార్గమని మండిపడింది. దీనికి పూర్తిగా పాక్‌దే బాధ్యత అని, మన సైన్యం బాధ్యతాయుతంగా స్పందిస్తూ జవాబిస్తోందని పేర్కొంది. పాక్ కూడా పరిస్థితిని సమీక్షించి తగిన తీవ్రతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికింది. ఇలాంటివాటిని బలంగా తిప్పికొట్టాలని మన సైన్యాన్ని ఆదేశించినట్లు తెలిపింది.

### బ్లాకౌట్ ఎత్తివేత.. మళ్లీ విధింపు

కాల్పుల విరమణ ప్రకటన రాగానే పంజాబ్‌లో బ్లాకౌట్‌ను అధికారులు ఎత్తేశారు. ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించినట్లు వార్తలు రాగానే దానిని తిరిగి విధించారు. గుజరాత్, కశ్మీర్, రాజస్థాన్‌లలో బ్లాకౌట్‌ను కొనసాగిస్తున్నారు. గుజరాత్‌లోని కచ్‌లోనూ డ్రోన్లు కనిపించాయి. కశ్మీర్‌లోని నగ్రోటా వద్ద చొరబాట్లకు జరిగిన యత్నాన్ని కాల్పులతో సైన్యం వమ్ము చేసింది. దిల్లీలో శనివారం ఉన్నతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ. చిత్రంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్, నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠీ, వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్

### 8 సైనిక స్థావరాల ధ్వంసం

శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకూ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్‌లోని 8 సైనిక స్థావరాలపై భారత్ శనివారం తెల్లవారుజామున విరుచుకుపడింది. రఫీక్, మురీద్, చక్లాలా, రహీంయార్ ఖాన్, సుక్కుర్, చునియన్. పర్సూర్, సియాల్‌కోట్ స్థావరాలపై మన యుద్ధ విమానాలు దాడులు చేశాయి. ఇందులో వైమానిక స్థావరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్ సైట్లు, ఆయుధ నిల్వ కేంద్రాలున్నాయి. కచ్చితమైన లక్ష్యాలతో ఈ దాడులు చేశామని, పౌర నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వెల్లడించారు. జమ్మూలోని నియంత్రణ రేఖకు ఆవలివైపు పాక్ సైనిక శిబిరాన్ని భారత దళాలు ధ్వంసం చేశాయి. సరిహద్దులు దాటేందుకు ఉగ్రవాదులు దీనిని లాంచ్‌ప్యాడ్‌గా వాడుకుంటున్నారు. దీంతోపాటు ట్యూబ్ డ్రోన్లను భారత్‌పై ప్రయోగించడానికి వీలుగా ఇక్కడ లాంచ్‌ప్యాడ్ ఉంది. దానిని కూడా భద్రతా దళాలు ధ్వంసం చేశాయి. భారత్ దాడులను పాక్ సైన్యం అధికార ప్రతినిధి షరీఫ్ చౌధరి ధ్రువీకరించారు. తాము వాటిని అడ్డుకున్నామని తెలిపారు. భారత్ దాడుల తీవ్రతను పెంచడంతో ప్రతీకార దాడులకు 'బున్‌యాన్ అల్ మార్సోస్' (ఇనుప గోడ) పేరుతో ఎదురుదాడి చేస్తున్నట్లు పాక్ తెలిపింది. మధ్యశ్రేణి ఫతే-1 క్షిపణుల్ని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించింది.

### పాక్ డ్రోన్లు, క్షిపణుల కూల్చివేత

పాక్ కవ్వింపు చర్యలను శనివారం భారత్ విజయవంతంగా అడ్డుకుంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, ఫైటర్ జెట్లతో జమ్మూ, పంజాబ్‌లలోని పౌర ఆవాసాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులకు ఆ దేశం ప్రయత్నించింది. మొత్తం 26 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంది. శ్రీనగర్, అవంతీపొరా, ఉధంపుర్‌లలోని వైమానిక స్థావరాల సమీపంలో మెడికేర్ సెంటర్, పాఠశాల లక్ష్యంగా దాడులు చేసింది. అర్ధరాత్రి దాటాక 1.40 గంటలకు పలు హైస్పీడ్ క్షిపణులతో పంజాబ్‌లోని వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో మన స్థావరాల సమీపంలో స్వల్పనష్టం వాటిల్లిందని కర్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. దాడులనూ విజయవంతంగా తిప్పికొట్టామని స్పష్టం చేశారు.

### దాయాది ప్రకటనలు పచ్చి అబద్ధం

ఉధంపుర్, పఠాన్‌కోట్, ఆదంపుర్, భుజ్ వైమానిక స్థావరాలపై పాక్ దాడుల కారణంగా స్వల్ప నష్టం జరిగిందని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. ఆదంపుర్‌లోని ఎస్-400 రక్షణ వ్యవస్థను, సూరత్‌గఢ్, సిర్సా వైమానిక స్థావరాలను, నగ్రోటాలోని బ్రహ్మోస్ స్థావరాన్ని, దేహ్రాంగ్యారీలోని ఆయుధ సామగ్రిని, చండీగఢ్‌లోని మందుగుండు డిపోను ధ్వంసం చేశామని పాక్ చేసిన ప్రకటనలు పచ్చి అబద్ధమని స్పష్టంచేశారు. పంజాబ్, రాజస్థాన్‌లలో చెక్కుచెదరకుండా ఉన్న వైమానిక స్థావరాల తాజా చిత్రాలను ఆమె మీడియా సమావేశంలో ప్రదర్శించారు. శ్రీనగర్, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో శనివారం ఉదయం భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని స్థానికులు పేర్కొన్నారు. దాల్ సరస్సులో క్షిపణి లాంటి వస్తువు పడింది. దీంతో భద్రతా బలగాలు, బాంబు నిర్వీర్య దళాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. జమ్మూలోని శంభూ ఆలయం సమీపంలోనూ పాక్ క్షిపణి శకలాలు దొరికాయి.

# అందాల పండగ..

- మొదటి పేజీ తరువాయి

"జయజయహే తెలంగాణ జననీ జయకేతనం" ఆలపించారు. ప్రారంభ వేడుక తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా సాగింది. ప్రపంచదేశాలకు మన కళల్ని అద్భుతంగా పరిచయం చేసింది.

గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన మిస్‌వరల్డ్ పోటీల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో ఆంత్రప్రెన్యూర్ సుధారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, మిస్‌వరల్డ్ క్రిస్టినా, సీఈవో జూలియా మోర్లే, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్

### రౌండ్ల వారీగా వచ్చిన అందాల భామలు

తెలంగాణ జానపద నృత్యాలతో నాలుగు ఖండాలకు చెందిన పోటీదారులను పరిచయం చేయడం వీక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చింది. కొమ్ముకోయ కళాకారులు లాటిన్ అమెరికా దేశాల పోటీదారులకు ఆహ్వానం పలికారు. తొలుత అర్జెంటీనా కంటెస్టెంట్ ర్యాంప్‌పైకి వచ్చారు. అనంతరం గోండు తెగకు చెందిన గుస్సాడి నృత్యంతో ఆఫ్రికా ఖండంలోని దేశాల పోటీదారును ఆహ్వానించారు. లంబాడీ-డప్పులు ప్రదర్శన విదేశీయులను అమితంగా ఆకట్టుకుంది. వీరు యూరోపియన్ దేశ పోటీదారులకు స్వాగతం పలికారు. ఒగ్గుడోలు కళాకారుల వేషధారణ, ప్రదర్శన ఆకట్టుకుంది. జాతీయ జెండాను చేతబూని కళాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. వీరు ఆసియా ఖండంలోని పోటీదారులను స్వాగతించారు.

### శాంతి, ఐక్యత సందేశం

సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా.. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకలు వైభవంగా, ప్రశాంతంగా జరిగాయి. 110 దేశాల అందాలభామలతోపాటు విదేశీ అతిథులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఆతిథ్యంతోపాటు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలను కోట్ల మంది తిలకించారు. ప్రపంచ శాంతికి, ఐక్యతకు మిస్ వరల్డ్ పోటీలు కూడా పాటుపడతాయని నిర్వాహకులు ప్రకటించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజీని ఈ వేడుకలు మరోసారి ప్రపంచానికి చాటిచెప్పాయని పర్యాటకశాఖ వర్గాలు తెలిపాయి.

### సైనికులకు సెల్యూట్..

11వ శతాబ్దానికి చెందిన పేరిణి నృత్యం పోటీలకు ప్రేరణగా నిల్చింది. దీన్ని 250 మంది నర్తకీమణులు వేదికపై అద్భుతంగా ప్రదర్శించారు. కంటెస్టెంట్స్‌లో అందరికంటే చివరగా మిస్ వియత్నాం ర్యాంప్ పైకి వచ్చారు. కార్యక్రమం చివరలో అందరూ కలిసి తమతమ జాతీయ జెండాలను చేతపట్టుకుని వచ్చారు. చివరలో మిస్ ఇండియా నందిని గుప్తా మూడు రంగుల జెండా పట్టుకుని వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాత్రి 8.05 గంటలకు వేదికపైకి చేరుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా వచ్చారు. మిస్ ఇండియాకు కరతాళ ధ్వనులతో ఆహూతులు స్వాగతం పలికారు. 'జనగణమన..' జాతీయ గీతాన్ని ప్రారంభ వేడుకల్లో పాడారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు వారి ధైర్య సాహసాలకు ఈ సందర్భంగా నిర్వాహకులు సెల్యూట్ చేశారు. కార్యక్రమం చివరలో మిస్ వరల్డ్ గీతాలాపన చేశారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో కార్యక్రమం ముగిసింది.

### కాల్పుల విరమణ ప్రకటనతో ..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రపంచ సుందరి పోటీలను ప్రారంభించడంపై మొదట్లో సందేహాలు నెలకొన్నాయి. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం లేదని అంతా భావించారు. కాల్పుల విరమణపై ప్రకటన రావడంతో సీఎం రేవంత్‌రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పోటీల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది చరిత్రాత్మక దినం. కేవలం ప్రపంచ సుందరి పోటీల ప్రారంభం మాత్రమే కాదు... కొన్ని రోజులుగా నెలకొన్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిన రోజు ఇది. అద్భుత పర్యాటక ప్రదేశంగా ఉన్న తెలంగాణ పర్యాటక అభివృద్ధికి అందరూ తోడ్పడాలి.

### జయేశ్ రంజన్, ప్రత్యేక ప్రధానకార్యదర్శి

ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి కృతజ్ఞతలు. గతేడాది పోటీదారుగా భారతదేశానికి వచ్చిన నేను అనేక జ్ఞాపకాలను పదిలం చేసుకున్నాను. ప్రపంచ సుందరి పోటీల్లో భాగస్వామ్యమవుతున్న వారందరికీ శుభాకాంక్షలు. ఈ పోటీలో పాల్గొనడం జీవిత కాలంలో ఒకే ఒకసారి వచ్చే అవకాశం. పోటీదారులంతా ఆయా దేశాల సంస్కృతికి ప్రతిబింబంగా, ప్రజల వాణిగా ఉండాలి.

### క్రిస్టినా పిజ్కోవా, మిస్ వరల్డ్ 2024

### ప్రత్యేక ఆకర్షణగా నందిని గుప్తా..

భారత్ తరఫున మిస్ వరల్డ్‌కు పోటీపడుతున్న మిస్ ఇండియా నందిని గుప్తా మన దేశ గొప్పదనం చాటేలా సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబయ్యారు. లెహంగాలో మెరిశారు. ఆమె క్యాట్ వాక్ చేస్తూ ముందుకు వస్తుంటే స్టేడియం అంతా ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో మార్మోగింది. పరిచయాల అనంతరం అతిథ్య దేశ హోదాలో ఆమె ముందు వరసలో నిలబడి అభివాదం చేశారు. చీరకట్టుతో ర్యాంపుపైకి వచ్చిన నేపాలి పోటీదారు అందరినీ ఆకర్షించారు.

మిస్ వరల్డ్ పోటీదారులు రకరకాల కాస్ట్యూమ్స్‌తో విశేషంగా ఆకట్టుకున్నారు. ఆహార్యంతో తమ దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబింపజేశారు. ర్యాంప్‌పై క్యాట్‌వాక్‌తోపాటు సంగీతానికి తగ్గట్టుగా నృత్యాలతో అలరించారు. తమ బాడీ లాంగ్వేజ్, భిన్న కాస్ట్యూమ్స్, ఆత్మవిశ్వాసపు అడుగులతో పోటీదారులు తొలి షోని విజయవంతంగా ప్రజెంట్ చేశారు.

# యుద్ధప్రాతిపదికన సీతారామ- సీతమ్మ సాగర్ పనులు

- మొదటి పేజీ తరువాయి

వెళ్లాలని ని ర్ణయించింది. శనివారం హైదరా బాద్‌లోని జలసౌధలో ఈ ప్రాజెక్టుపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ విలేకరులతో మాట్లాడారు.

### 7.80 లక్షల ఎకరాలకు నీళ్లివ్వడమే లక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో 7.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. 'సీతారామ పథకంలో ఇప్పటికే మూడు పంపుహౌస్‌లను ప్రారంభించగా మరొక దాని పనులు 97 శాతం పూర్తయ్యాయి. పాలేరు, ఏన్కూరు లింకు కాలువలు, సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులు పురోగతిలో ఉన్నాయి. పనుల్లో ఇంజినీర్లు వేగం పెంచాలి. సీతమ్మసాగర్ బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి పర్యావరణ అనుమతి లేకుండా నిర్మించినందుకు జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్జీటీ) విధించిన రూ.51.41 కోట్ల అపరాధ రుసుం రద్దుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రతిపాదించిన పనులను పరిశీలనలోకి తీసుకుంటాం' అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

### ప్రధాన కాలువ, సొరంగాల నిర్మాణాలపై చర్చ

సీతారామ ఎత్తిపోతల ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీలు, సొరంగాల నిర్మాణాలపై సమావేశంలో కీలక చర్చ జరిగినట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు... ఈ ప్రాజెక్టుపై కొత్తగూడెం సర్కిల్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా.. ఈఎన్సీ అనిల్‌కుమార్ పలు అంశాలు వివరించినట్లు సమాచారం. రూ.19,325 కోట్లతో చేపట్టాల్సిన బ్రాంచి కాలువలు,

డిస్ట్రిబ్యూటరీల నిర్మాణాలకు సంబంధించి సవరించిన అంచనాలకు ప్రభుత్వ ఆమోదం అనంతరం ఉత్తర్వులు విడుదల కావాల్సి ఉంది. పునరాకృతితో చేపట్టిన సీతారామ పథకంలో ఇల్లెందు ప్రాంతానికి నీళ్లు వచ్చే మార్గం లేకుండా పోయిందని, ప్రత్యామ్నాయం చూపాల్సి ఉందని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టులో సాంకేతికంగా ఇది ఎంత వరకు సాధ్యం అంటూ.. మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఈ భూ సేకరణ ఎందుకు పూర్తి కావడం లేదన్నారు. చాలాకాలం నుంచి ఒకే చోట పనిచేస్తున్న అధికారులను మార్చితేగానీ ఫలితాలు వచ్చేలా లేవు అని పేర్కొన్నారు. సమీక్షలో శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంపై డ్రోన్లు, పారాగ్లైడర్ల సంచారం నిషేధం

- మొదటి పేజీ తరువాయి

భారత్- పాక్ కాల్పుల విరమణ ప్రకటన అనంతరం మరోసారి విమానాశ్రయ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. మూడు, నాలుగు రోజుల పాటు విమానాశ్రయం వద్ద అదనపు భద్రతను కొనసాగించాలని నిర్ణయించారు. ప్రస్తుతం దిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ప్రయాణికుల సంఖ్య పెరిగిందని విమానయాన సంస్థలు తెలిపాయి.

## మాజీమంత్రి విడదల రజిని ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్టు

- మొదటి పేజీ తరువాయి

అసలు ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో చెప్పాలని ఆమె పోలీసులను కోరారు. దాంతో మీ పైన కూడా కేసు పెడతానంటూ పోలీసు అధికారి ఆమెను హెచ్చరించిన వీడియో వైరల్ అవుతోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇక, ఇప్పటికే విడదల రజినిపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న సమయంలో స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేశారని ఆమెపై అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే విడదల రజినిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఆమె మరిది గోపీని గత నెలలో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.

## దేశం కోసం ఏకమవుతాం

భారతదేశం, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం శుభపరిణామమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా 'దేశమే ప్రథమం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ దేశాన్ని కాపాడుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతికి ఉగ్రవాదం పెను సవాలుగా మారిందని, ఇది దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో నేడు రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వమత ప్రార్థనా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై ప్రసంగించారు. శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు భారత్, పాకిస్థాన్ దేశాల ఆర్మీ ఉన్నతాధికారులు చర్చించుకుని కాల్పుల విరమణకు నిర్ణయం తీసుకోవడం ఒక సానుకూల పరిణామమని చంద్రబాబు అన్నారు. ఈ ప్రతిపాదన తొలుత పాకిస్థాన్ నుంచి రావడం, దానికి భారత్ అంగీకరించడం గమనార్హమన్నారు. "మన దేశానికి యుద్ధం చేయాలనే ఉద్దేశం లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది," అని ఆయన తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు 12వ తేదీన పరిస్థితిని సమీక్షించుకుంటారని వెల్లడించారు. ఉద్రిక్తతల కారణంగా నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం చేయాలని సూచించారు. "దేశ సమగ్రత పరిరక్షణకు ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంపూర్ణంగా అండగా ఉంటారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు అందరూ మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదంపై మన దేశం చేస్తున్న పోరాటానికి అందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పహల్గామ్ ఘటన అనంతరం సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయని కొనియాడారు. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారని, వారిలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ కూడా ఉన్నారని గుర్తుచేశారు. 25 ఏళ్ల వయసులోనే దేశ రక్షణ కోసం, తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని వీరమరణం పొందుతానని చెప్పి, పాకిస్థాన్‌తో జరిగిన పోరులో మురళీనాయక్ అసువులు బాశారని ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఇతర దేశాలను దెబ్బతీయాలనే ఆలోచన భారతదేశానికి లేదని, అయితే మన సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని సీఎం స్పష్టం చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని ఎన్నటికీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశం కోసం పనిచేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, విభిన్న సిద్ధాంతాలు ఉండవచ్చని, కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్తు దృష్ట్యా ఎప్పుడూ వెనుకంజ వేయలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మత విద్వేషాలకు తావులేదని, అందుకే అన్ని మతాల ప్రతినిధులతో కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, భారతదేశం చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల్లో ప్రజలు బాంబుల మోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, విద్యార్థులు స్వస్థలాలకు తిరిగి వచ్చారని గుర్తుచేశారు.

## నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు."జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం.తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం.

ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం" అంటూ లోకేశ్

# మాల మహానాడు ఆధ్వర్యంలో మురళి నాయక్ కి ఘన నివాళి.



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మే 10. వలిగొండ మండలం అంబేద్కర్ చౌరస్తాలో వీర జవాన్ మురళి నాయక్ భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందారు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు మామిండ్ల రత్నయ్య మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి మాల మహానాడు జిల్లా నాయకులు నీలం నరేందర్ రాపోలు పవన్ కుమార్ మాల మహానాడు మండల కార్యదర్శి కాశమల్ల శేఖర్ వల్లమల్ల రత్నయ్య బోడ విజయ్ కుమార్ కట్ట సురేష్ బందెల బిక్షం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ ఆరవ దశ నిర్మాణ కార్మికులను పనిలోకి తీసుకోవాలి.

- ఐ ఎఫ్ టి యు డిమాండ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 10,పాల్వంచ కేటీపీఎస్ ఆరవదశ నిర్మాణ కార్మికులను విధుల్లోకి తీసుకొని ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరుతూ గత 46 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టి యు బృందం సందర్శించి వారికి మద్దతు తెలియజేశారు. అనంతరం దీక్ష శిబిరంలో ఉన్న కార్మికులను ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఉపాధ్యక్షులు జే సీతారామయ్య మాట్లాడుతూ 2008 నుండి 2013 వరకు జరిగిన ఆరవ దశ నిర్మాణంలో ఉన్న కార్మికుల ను ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రకటన లేకుండా 450 మందికి పైగా కార్మికులని తొలగించారు ఇది చట్టరీత్యా రాజ్యాంగ రిత్య విరుద్ధ%శీ% అని వారన్నారు. ఆ తర్వాత ఏడవ దశ నిర్మాణంలో ఆరవ దశ నిర్మాణ కార్మికులు తీసుకుంటామని హామీ ఇచ్చి ఆ హామీలను కూడా పక్కకు పెట్టి 450 మంది కార్మికులను పని లేకుండా నట్టేట ముంచారని వారన్నారు.ఏజెన్సీలో ఐదవ ఆరవ షెడ్యూల్ అయినప్పటికీ ఆదివాసీలను గిరిజనులను మోసం చేయడం సరైనది కాదని వారన్నారు. గత 46 రోజులుగా ఎండలో మాడుతూ నిరాహార దీక్షలు చేస్తున్నారని ఈ కార్మికులని ఆదుకోవాల్సిన బాధ్యత యజమాన్యంకే ఉందని వారన్నారు. ఈ పని మీదనే ఆధారపడి అనేకమంది కుటుంబాలు ఉన్నాయని ఈ పని మీదనే ఆధారపడి పిల్లల వివాహాలు అప్పులు చేసి బ్యాంకులలో అప్పులు చేసి ఇంటి నిర్మాణాలు లాంటివి చేశారని ఒక్కసారిగా ఉద్యోగం పోవడంతో బ్రతుకు భారంగా మారిందని వారు అన్నారు. తక్షణమే గత 46 రోజులుగా సమ్మె చేస్తున్న కేటీపీఎస్ ఆరవ దశ నిర్మాణ కార్మికులను పనులకు తీసుకోవాలని వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు తరఫున డిమాండ్ చేస్తున్నాం లేనిచో యూనియన్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు చేయాల్సి వస్తుందని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, పాల్వంచ ఏరియా నాయకులు కే నరసింహ రావు,మంకేన వెంకటేశ్వర్లు, నిమ్మల భాస్కర్, మల్లేష్,ఆరవ దశ నిర్మాణ కార్మికులు లక్ష్మణ్ హతిరం,వీరేష్, వెంకన్న, లక్ష్మీ తో పాటు మిగతా కార్మికులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ఇంకెప్పుడు పూర్తి చేస్తారు..?

- ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అసంతృప్తి
- భద్రాచలం రోడ్డు స్టేషన్ పనుల జాప్యంపై ఆగ్రహం
- త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు




సి కె న్యూస్ ప్రతినిధి,కొత్తగూడెం: భద్రాచలం రోడ్డు ( కొత్తగూడెం) రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేయడంలో జరుగుతున్న జాప్యంపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఈ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అనుకున్న సమయంలో పనులు జరగకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి.. వారి దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి.. పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించారు. ఇకనైనా.. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీ వెంట మాజీ జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాల్ రావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం రైల్వే స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రఘురామిరెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 10,కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు నతనడక నడుస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని ప్రజలకి , రైల్వే ప్రయాణికుల కు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ లో అన్ని రకాల సౌకర్యాలతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. కరోనాలో రద్దు చేసినటువంటి రైళ్లు అన్నింటిని తక్షణం పునరుద్ధరణ చేయాలని కోవూరు రైల్వే లైన్ పనులు, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు నడుస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్లో మూడవ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని, కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించి నడిపించాలని, కొత్తగూడెం నుండి తిరుపతికి , శిరిడీకి ప్రత్యేక రైలు నడపాలని, తదితర రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి ఆర్ యు సి సి మెంబర్ వైస్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయ్, హైమావతి, కేకే శ్రీనివాస్, రావి రాంబాబు, తలువు అనిల్, జయప్రకాష్, బాల ప్రసాద్, సాయి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు తైతాలు పాల్గొన్నారు



# ఉగ్రవాదంపై భారత్ ఉగ్రరూపం



- కీలకమైన ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యం వీరత్వానికి సెల్యూట్
- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు సంఘం గ్రామం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 10. మీడియాతో మాట్లాడుతూ భారత సైన్యాన్ని ఎదిరించే దమ్ము లేక సామాన్య ప్రజలపై పాక్ సైన్యం చేస్తున్న బాంబు దాడులు వారి నీచమైన బుద్ధికి నిదర్శనమని, జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోతే..భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో..ఈనెల 7న పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి..ఉగ్రవాద శిబిరాలను నిర్వీర్యం చేసినప్పటి నుండి..పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూ..ఎల్ఓసి వెంట కాల్పులు జరుపుతూ..భారత్ పైన డ్రోన్లతో, బాంబులతో అమాయక ప్రజలపై దాడులు చేస్తుంటే..పాక్ సైన్యాన్ని నిల్వరించి వీర మరణం పొందిన జవాన్లకు కన్నీటితో ఘన నివాళులర్పిస్తూ..వారి త్యాగానికి పాదాభివందనం చేస్తున్నామని బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్, ఆయన స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం, ధర్మం కోసం శక్తి వంచన లేకుండా పోరాడుతూ..ఉగ్రవాదులకు, తీవ్రవాదులకు కాపు కాస్తున్న పాక్ సైన్యాన్ని చీల్చి చెండాడుతూ దూసుకుపోతున్న మన భారత సైన్యానికి మనమంతా అండగా నిలబడదామన్నారు. రోజు రోజుకు భయంతో భారత సైన్యం దాటికి ఉక్కిరి బిక్కిరి అవుతూ..ఊపిరి ఆడని దయనీయస్థితిలో పాకిస్తాన్ ఉందని, అయినప్పటికీ పశ్చాత్తాపం, తప్పు చేశామనే బాధ ఏమాత్రం వారిలో లేదన్నారు. ప్రపంచ పటంలో పాకిస్తాన్ లేకున్నా మంచిదే కానీ..ఉగ్రవాదం, తీవ్రవాదం లేకుండా వాళ్లు బ్రతకలేరని, మత ఉన్మాదంతో ప్రపంచ అశాంతికి కారణమవుతున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు బహిష్కరించాలన్నారు. 140 కోట్ల మంది భారతీయులు ఒక్కసారి గట్టిగా జై భారత్ అంటే ఆ శబ్దానికే పాకిస్తాన్ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. పాకిస్తాన్ కు అహం, బలుపు చైనా,టర్కీ దేశాలని..రేపు పాకిస్తాన్ ఉగ్రవాదులు మీపై కూడా దాడి చేస్తే మీకు అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని భారతదేశానికి క్షమాపణలు చెప్పి ఇకముందు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వంకర బుద్ధి మానుకొని ప్రశాంతంగా జీవించాలని, లేకపోతే ప్రపంచ పటంలో మీ దేశాలు కూడా ఉండవని..ఇది హిందూస్తాన్ హెచ్చరికగా చెప్తున్నామన్నారు.

# పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం



సి కె న్యూస్ :జమ్మూకాశ్మీర్‌లో పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే (29)
సచిన్ యాదవ్‌రావు వనాంజే స్వస్థలం మహారాష్ట్ర - తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్ గ్రామం
ఈరోజు స్వస్థలానికి చేరుకోనున్న సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహం

# సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తాం..


- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- సింగరేణి ప్రధాన కార్యాలయం సందర్శించి.. డైరెక్టర్ (పా)తో సమీక్ష

సి కె న్యూస్ ప్రతినిధి,కొత్తగూడెం: నల్ల బంగారం వెలికితీస్తూ..శ్రమిస్తున్న సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అభయమిచ్చారు. శనివారం కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయానికి వెళ్లి.. ఆ సంస్థ డైరెక్టర్ (పా) కే. వెంకటేశ్వర్లు, జీఎం, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా చూడాలని, కార్మికులకు విధి నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ పరంగా సింగరేణికి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరి పారదర్శకంగా జరగాలి.

మానే రామకృష్ణ భద్రాచలం బిఆర్ఎస్ నియోజకవర్గ బాధ్యులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 10,ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో అధికారులు పారదర్శకత పాటించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ గారు ఒక ప్రకటన తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే అతని అనుచరులు నియోజకవర్గంలో అన్ని మండలాలలో తమ స్వార్ధ ప్రయోజనాల కోసం లిస్టు తయారుచేసి ఆ లిస్టులే అధికారులు ఆమోదించాలని అధికారుల పై ఒత్తిడి తీసికొస్తూ అధికారులని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు.
ఎల్ 1, ఎల్2, ఎల్3, అనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మానే రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో పర్యవేక్షిస్తామని ఎటువంటి అవకతవకల కు పాల్పడ్డా ఎంతటి వారినైనా ఉపేక్షించే పనిలేదని అధికారులు ఈ విషయంలో తగు జాగ్రత్త వహించాలని లేనియెడల ఎస్సీ, ఎస్టీ కమిషన్ మరియు న్యాయస్థానాలను ఆశ్రయిస్తానని మరల రీయంక్వైరీ చేయిస్తామని అట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించబోమని హెచ్చరించారు.
మొన్న జరిగిన గృహ నిర్మాణ శాఖామంత్రి గారి భద్రాచల నియోజకవర్గ పర్యటనలు ప్రతి మండలంలో ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవ్వడమే లబ్ధిదారుల ఎంపిక లిస్టులో ఎంత అవినీతి జరిగిందో దీనికి నిదర్శనం అని అన్నారు అట్టి విషయంలో మరలా సర్వే చేసి నిరుపేదలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ మానే రామకృష్ణ డిమాండ్ చేశారు.

# పార్టీ సంస్థగత నిర్మాణానికి పాటుపడదాం

- బీజేపీ జిల్లా సంఘటన-సంరచన ప్రభారీ పాపారావు పిలుపు
- జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావుతో కలిసి సమావేశం

సి కె న్యూస్ ప్రతినిధి:భారతీయ జనత పార్టీ సంస్థగత నిర్మాణానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని ఆ పార్టీ జిల్లా సంఘటన సంరచన ప్రభారీ పొనుగోడు పాపారావు పిలుపునిచ్చారు. బీజేపీ సంఘటన-సంరచన కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాపారావు ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. దేశంలో బీజేపీ నేతృత్వంలో ఇప్పటికే చారిత్రాత్మక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ సంరచన నిర్వహిస్తున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గ, మండల కమిటీలతో పాటు బూతు లెవల్ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ. రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ ఫోరమ్ పెబ్బేరు మండలం అధ్యక్షులుగా ఎద్దుల శివరాజు ఎన్నిక.

● సమాచార హక్కు చట్టం - సామాన్యుడి చేతిలో వజ్రాయుధం.



**పెబ్బేరు మే10 (సి కే న్యూస్)**సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని జి.రవికుమార్ అన్నారు.సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరమ్ పెబ్బేరు మండలం అధ్యక్షులుగా ఎద్దుల శివరాజు నియమితులయ్యారు.ఈ మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా శివరాజు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత,జవాబుదారితనం సాధ్యమన్నారు.తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యవారిపల్లి ప్రీమియర్ లీగ్ ఏ పి ఎల్ -1 ముగిసింది....



**పెబ్బేరు మే /10 (సి కే న్యూస్)**పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామం ఏ పి ఎల్ – 1మ్యాచ్ ముగిసినందున క్రీడాకారులకు
మొదటి బహుమతి గా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 20,000 రూపాయలు , రెండవ బహుమతి గా గౌని బుచ్చారెడ్డి, గౌని కోదండరాం రెడ్డి 15,000 రూపాయలు సంబంధిత వ్యక్తుల ద్వార గెలిచిన క్రీడాకారులకు అందజేశారు.
ఈ కార్యక్రమం లో గౌని జశ్వంత్ రెడ్డి, గౌని ఓం ప్రకాష్ రెడ్డి,గ్రామ నాయకులు మద్దిలేటి, గుణ సాగర్, కురుమూర్తి, మజీద్, ఆరిఫ్, ఆర్గనైజర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

● కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం కొత్తగూడెం నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటించారు. 16వ డివిజన్ లో పాల సత్య నారాయణ రెడ్డి నానమ్మను పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురైన మాజీ జడ్పీటీసీ పరం జ్యోతిరావును పరామర్శించారు. చుంచుపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు అండగా ఉంటానని అభయమిచ్చారు. బాబు క్యాంప్ కాలనీలో గొల్ల శ్రీను నివాసం వద్ద, సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామంలో నాగార్జున నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఈ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.
ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కూలింగ్ ఏసీ హెల్మెట్లు పంపిణీ చేసిన నగర సీపీ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 10 :** డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్,. కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ నగరంలో మండుటెండల్లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి వేసవి తాపం నుండి కొంత ఉపశమనం కలిగించే విధముగా చెయ్యాలినే ఆలోచనలో భాగంగా కొద్ది రోజుల క్రితం 220 కూల్ జాకెట్లను ట్రాఫిక్ సిబ్బందికి అందజేసిన చేసిన విషయం విదితమే, అందులో భాగంగా ఈ రోజు కొందరు దాతలు సహయంతో సుమారు రూ.6,00,000/–లు విలువ గల 30 కూలింగ్ ఏసీ హెల్మెట్లు కరమ్ సేఫ్టీ అనే కంపెనీ నుంచి కొనుగోలు చేశారు, దానితో పాటుగా మరొక 40 కూల్ జాకెట్లను ఈ రోజు సీపీ చేతులు మీదగా ట్రాఫిక్ సిబ్బందికి పంపిణీ చేశారు.

# విశ్వ శాంతి కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం, భారత దేశ సర్వ సైనిక విజయ ప్రాప్యర్థం 650 మంది భక్తులచే 108సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** కే సీ దాస్ స్మారక సేవా సంస్థ మరియు హైదరాబాద్ కు ఆధ్యాత్మిక అనుబంధ సంస్థ అయిన సనాతన ధర్మ వారధి వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీ రామ చంద్రమూర్తి నిర్దేశంలో విశ్వ శాంతి కోసం , సనాతన ధర్మ పరిరక్షణ కోసం , భారత దేశ సర్వ సైనిక విజయ ప్రాప్యర్థం తలపెట్టిన కోటి హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా శనివారం వైరా రోడ్డు నందు గల కోణార్క్ ఏసి ఫంక్షన్ హాల్ లో సుమారు 650 మంది భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం 108 సార్లు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగినది . ఈ కార్యక్రమం సనాతన ధర్మ వారధి సంస్థ ఆధ్వర్యంలో మరియు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా సత్యసాయి సేవా సంస్థల సహకారంతో అత్యంత అద్భుతంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ వారిధి సంస్థ ప్రతినిధులు డా? గోటేటి శశి కిరణ్ , డా? పసుమర్తి శ్రీనివాస్ , శివరాజు వెంకట సత్యనారాయణ , కందిబండ రమా మనోహర్ రావు , కందిబండ ప్రసాద్ మరియు ఖమ్మం జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు దమ్మాలపాటి సుధాకర్ , ఖమ్మం సత్యసాయి సంస్థ కన్వీనర్ ఆలస్యం నరసింహారావు , గన్నవరపు ఆదినారాయణ , కోణార్క్ రెస్టారెంట్ అధినేత శ్రీ ప్రతాపని నరసింహారావు శైలజ దంపతులు , శ్రీ సాయి భజన మండలి అధ్యక్షులు గన్నవరపు నాగేశ్వరరావు , ప్రముఖులు దేవకి వాసుదేవరావు దంపతులు , బోనాల రామకృష్ణ , వేములపల్లి వెంకటేశ్వరరావు , ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ , ఖమ్మం ఎసిపి మహముద్ , ఖమ్మం నగరం ట్రాఫిక్ సిఐలు సాంబశివ రావు , శేరి రాము తదితరులు పాల్గొన్నారు .

# త్రీటౌన్ ప్రాంతంలో చలివేంద్రాలను ప్రారంభించిన దేవకీ వాసుదేవరావు దంపతులు



**సికె న్యూస్ ప్రతినిధి**
ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో గల వ్యవసాయ మార్కెట్ వద్ద మరియు 33 వ డివిజన్ గాంధీ నగర్ లో స్వర్గీయ శ్రీ మువ్వల తులసి దాస్ జ్ఞాపకార్థం దేవకీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది . దానితోపాటు మజ్జిగ పంపిణీ కూడా చేయడం జరిగింది . మువ్వల తులసీదాసు గతంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజల సమస్యలను తీర్చడంలో మరియు ఆర్యవైశ్య సంఘంలో కూడా ప్రముఖ పాత్రను పోషిస్తూ వ్యాపార సంఘంలో ఉన్నటువంటి సమస్యలను తీరుస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో వారి యొక్క పాత్రను పోషించడం జరిగింది . వారి యొక్క అకాల మరణం ఆర్యవైశ్యులను మరియు ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ప్రజలను కలచివేసింది . వారి యొక్క జ్ఞాపకాలను ఖమ్మం జిల్లా ప్రజలు ఇంకా మరిచిపోలేదు . వారి యొక్క సేవ గుణాన్ని అదేవిధంగా కొనసాగేలా వారి యొక్క జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ వేసవికాలంలో ప్రజలకు ఎంతో కొంత సహాయం జరగాలని తీవ్రంగా ఉన్నటువంటి ఎండల నుండి ప్రజల యొక్క దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను దేవకి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దేవకీ వాసుదేవరావు దంపతులు ఏర్పాటు చేయడం జరిగింది . దేవకి ఫౌండేషన్ అధినేత శ్రీ దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ మువ్వల తులసీదాసు అకాల మరణం వ్యాపార వర్గాలలో మరియు ఖమ్మం జిల్లాలో ఒక దురదృష్టకరమైన సంఘటన అని తెలియజేయడం జరిగింది . ఆ రోజు నుండి వారికి తోచిన విధంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజలకు పుస్తకాల పంపిణీ మరియు గతంలో ఖమ్మంలో మున్నేరు వరదలు సంభవించినప్పుడు తమ వంతుగా అనేక నిత్యావసర వస్తువులు మరియు దుప్పట్ల పంపిణీ దేవకి ఫౌండేషన్ ద్వారా అందచేయడం జరిగింది . అంతేకాకుండా వారు మున్ముందు రాబోయే రోజుల్లో కూడా వారి వంతుగా అనేక సేవా కార్యక్రమాలను ప్రజల కొరకు చేస్తానని తెలియజేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో పాలుపంచుకున్నటువంటి వారి యొక్క మిత్రబృందం మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు వారు ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని వారికి భగవంతుడు అందుకు కావాల్సిన ఆర్థిక శక్తిని మరియు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ వారు మున్ముందు అనేక సేవా కార్యక్రమాలను చేయాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకోవటం జరిగింది .

# మే 12 బుద్ధ జయంతి సభను జయప్రదం చేయండ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** ఖానాపురం హవేలీ టీ వి.రాజు అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో మే 12న నేలకొండపల్లిలోని బౌద్ధ స్తూపం నందు బౌద్ధ జయంతిని జరపాలని సమావేశం పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు మాట్లాడుతూ ఖమ్మం పట్టణమునందు బౌద్ధ స్తూపం ఉండటం అనేది ఖమ్మం జిల్లాకే గొప్ప చరిత్ర అని ఆ చరిత్రను ఈ ప్రాంత ప్రజలకు తెలియపరచటంలో ఈ జిల్లా అధికార రాజకీయ యంత్రాంగం ఫెయిల్ అయిందని . ఇకనైనా నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపాన్ని టూరిస్ట్ ప్లేస్ గా తీర్చిదిద్దాలని తద్వారా ప్రజలకు బుద్ధున్ని చరిత్ర తెలుస్తుందని అన్నారు . బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ బుద్ధుడు అష్టంగా మార్గాన్ని ఈ దేశం విస్మరించబట్టే బుద్ధుడి జ్ఞానాన్ని ప్రజలకు అందించకపోబట్టే ఇంకా ఈ దేశంలో అసమానతలు కొనసాగుతున్నాయని ఈ దేశంలో పుట్టిన బుద్ధుణ్ణి ఈ దేశం నుండి తరిమి కొట్టడం వల్లనే ఈ దేశంలో హింస కొనసాగుతుందని అన్నారు . బుద్ధుడిని అడుగుజాడల్లో నడిచే దేశాలు శాంతిని కోరుకుంటున్నాయని అన్నారు . ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నెలకొండపల్లిలో బౌద్ధ స్తూపాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా తీర్చిదిద్దాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బౌద్ధ నాయకులు రామకృష్ణ , బీసీ జేఏసీ నాయకులు చిట్టోజు రమేష్ , జి కోటేశ్వరరావు , ఎలగందుల రాధాకృష్ణ తదిరులు పాల్గొన్నారు .

# 3 రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -10:**మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
ఆదివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు. రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెపల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. 3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.
రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు, రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు.
ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, డిఇ ఝాన్సీ, ఏడిఏ వెంకటేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

**తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబులు**

**భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**బోనకల్ మండలం చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/బోనకల్, మే-10:**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.
ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు
హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చిరునోముల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 85, మోటమర్రి గ్రామ రెవెన్యూ సదస్సులో 160 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## నాతో పెట్టుకుంటే.. ఏమవుతుందో తెలిస్తే...?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుంది.

**నష్టం చేకూరుస్తుందని...**

అయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్.

**సంకేతాలవేనా?**

కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.


**ఈడీ తో పాటు...**

ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఈ పదీ అలవాటు చేసుకుంటే.. మీ బ్రెయిన్ పవర్ ఫుల్?!

**చిన్నపాటి వ్యాయామాల నుంచి చన్నీటి స్నానం దాకా ఎన్నో మార్గాలు**
**మెదడుకు పదును పెడుతూ ఉంటే మరింత పవర్**
**ఏమేం చేయాలన్న దానిపై ఆరోగ్య నిపుణులు చేస్తున్న సూచనలివీ..**

పొద్దున్న లేస్తే సవాలక్ష పనులు. ఒత్తిళ్లతో మెదడు మొద్దుబారిపోతుంటుంది. చురుగ్గా ఉండలేకపోతుంటాం. ఏకాగ్రత కుదరదు. కానీ ఈ సమస్యలను తప్పించి మెదడు చురుగ్గా, పవర్ ఫుల్ గా పనిచేసేందుకు పది రకాల అలవాట్లు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. వీటితో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా శక్తితోపాటు మొత్తంగా మెదడు శక్తిమంతం అవుతుందని వివరిస్తున్నారు. ఆ సూచనలు ఏమిటో చూద్దామా..



**శారీరక కదలికలు, వ్యాయామం**

వ్యాయామం, శారీరక కదలికలు శరీరంలో రక్త సరఫరా తగిన విధంగా ఉండేలా చూస్తాయి. ముఖ్యంగా మెదడుకు రక్త సరఫరా పెరిగి.. ఆక్సిజన్, పోషకాలు తగిన స్థాయిలో అందుతాయి. అందుకని మరీ కఠిన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని.. ఏరోబిక్ వ్యాయామాలు, నడక, జాగింగ్ వంటివి కూడా సరిపోతాయని నిపుణులు చెప్తున్నారు.

**మెదడుకు శక్తినిచ్చే ఆహారం**

యాంటీ ఆక్సిడెంట్లు, మంచి ఫ్యాట్స్, విటమిన్లు, మినరల్స్ ఉండే ఆహారం తీసుకుంటే.. మెదడుకు సంబంధించి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా కూరగాయలు, బెర్రీస్, చేపలు, డ్రైఫ్రూట్స్ వంటివి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.

**తగినంత మంచి నిద్ర**

మనం నిద్రపోయినప్పుడు మెదడు.. మన జ్ఞాపకాలు, కొత్తగా నేర్చుకున్న అంశాలను క్రమపద్ధతిలో స్టోర్ చేసుకుంటుంది. రోజువారీ ప్రక్రియల్లో ఉత్పత్తయ్యే విష పదార్థాలు, వ్యర్థాలను బయటికి పంపిస్తుంది. అలాగని ఎక్కువ సేపు నిద్రపోవడం కాదు. తగినంత సమయం, పూర్తి గాఢనిద్ర ఉండేలా జాగ్రత్త పడాలి.

**ధ్యానం చేయడం**

రోజూ కాసేపు ప్రశాంతంగా కూర్చుని ధ్యానం చేయడం వల్ల మెదడులోని గ్రేమేటర్ పెరుగుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనల్లో తేలింది. మనం కొత్త విషయాలు నేర్చుకోవడానికి, జ్ఞాపకశక్తికి, ఉద్వేగాలను నియంత్రించుకోవడానికి ఈ గ్రే మేటరే కీలకం.

**సోషల్ యాక్టివిటీస్..**

స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలసి సరదాగా గడపడం, హృదయపూర్వక సంబంధ బాంధవ్యాలను నెరపడం కూడా మెదడు చురుగ్గా, శక్తిమంతంగా ఉండటానికి తోడ్పడుతుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. ఈ అలవాటు వృద్ధాప్యంలో మతిమరపు రాకుండా కూడా చూస్తుందట.

**మెదడుకు మేత.. పజిల్స్..**

ఏదైనా చదువుతూ ఉండటం, పజిల్స్, కొత్త సబ్జెక్టులను నేర్చుకోవడం వంటివి మెదడు పనితీరును బాగా మెరుగుపరుస్తాయని అమెరికాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధనల్లో తేలింది. మెదడుకు ఎప్పుడూ పనిచెప్తుండటం వల్ల న్యూరోప్లాస్టిసిటీ అంటే మెదడు కణాలు యాక్టివ్ గా ఉండటాన్ని పెంచుతుందట.

**కొత్త భాష, కొత్త వాయిద్యం నేర్చుకోవడం..**

ఏదైనా కొత్త భాషను, కొత్త వాయిద్యాన్ని నేర్చుకోవడం వంటివి మెదడులోని వివిధ భాగాలను యాక్టివేట్ చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. శరీరంలోని చేతులు, కాళ్లు, చర్మం, కళ్లు వంటి అవయవాలను నియంత్రించే సామర్థ్యం మరింత పెరుగుతుందని.. వృద్ధాప్యంలో వచ్చే సమస్యలను ఇది దూరంగా ఉంచుతుందని వివరిస్తున్నారు.

**చేతి రాతను ప్రాక్టీస్ చేయడం**

మంచి చేతి రాతను ప్రాక్టీస్ చేయడం కూడా మెదడు పనితీరును, మోటార్ స్కిల్స్ ను పెంచుతుందట. ఇది భాష, ఆలోచనా శక్తి వంటి వాటిని మెరుగుపరుస్తుందట.

**కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం**

రోజూ కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలో వేగస్ నాడీ స్టిమ్యులేట్ అవుతుందట. నోరాడ్రినలిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది యాంగ్జైటీని తగ్గించి.. మెదడు చురుగ్గా చేస్తుందట.

**పాజిటివ్ దృక్పథాన్ని పెంచుకోవడం**

నెగెటివ్ ఆలోచనలను దూరం పెట్టి.. పాజిటివ్ థింకింగ్ ను పెంచుకోవడం వల్ల శరీరంలో ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్లు తగ్గిపోతాయట. మానసిక ఆరోగ్యం బాగుంటే మెదడు పనితీరు బాగుంటుందని.. జీవితకాలం పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# ఇవి తిన్నా.. ఇవి తాగినా కూడా బరువు ఇట్టే తగ్గిపోతారు

‘తక్కువ పని చేస్తూనే.. ఎక్కువ ఫలితం పొందాలి’.. చాలా మంది మైండ్స్ దీనికే అలవాటు పడ్డయ్. దీనికే స్మార్ట్ వర్క్ అని పేరు పెట్టి కొత్త కొత్త పద్ధతులు కనుగొంటున్నారు. ఇదే ఎక్సర్ సైజ్ కి, హెల్త్ కి కూడా వర్తిస్తుంది. ‘అబ్బ వెయిట్ తగ్గాలంటే రోజూ గన్ని కిలోమీటర్లు ఉరకాల్నా? ‘అని చాలా మంది గొణుక్కుంటారు. ఇలాంటి వాళ్ల కోసమే తక్కువ ఎఫర్ట్స్ తో బరువు తగ్గేలా, ఆరోగ్యంగా ఉండేలా కొత్త టిప్స్ కనుగొన్నరు కొంతమంది ఫిట్నెస్ నిపుణులు. ‘తిన్న క్యాలరీల కంటే ఎక్కువ క్యాలరీలను ఖర్చు చెయ్యాలి’అని అందరికి తెలిసిన సూత్రాన్ని దీనికి అప్లై చేసినరు.



**రెండు పనులు ఒకేసారి**

యాక్టివ్ గా ఉండాలంటే ఎక్సర్ సైజ్ చెయ్యాలి. కానీ మీరు టీవీ చూస్తూ బిజీగా ఉంటారు. చెయ్యాలని తెలిసినా.. బద్ధకంతో చెయ్యలేరు. అందుకే
టీవీ చూస్తూనే కొన్ని పుషప్స్ చేయండి
బ్రష్ చేస్తున్నప్పుడు కొన్ని గుంజీలు తీయండి.
లంచ్, డిన్నర్ తర్వాత కనీసం ఓ ఇరవై నుంచి ముప్పై నిమిషాలు పాటలు వింటూ నడవండి.

**మంచి మసాల దినుసులు**

మన జీవక్రియకు తోడ్పడే లవంగం, దాల్చిన చెక్క, పసుపు, ఎర్ర మిరియాలు, అల్లం వంటి పదార్థాలు రోజూ మీ డైట్ లో ఉండే విధంగా చూసుకోండి.
లవంగం, దాల్చిన చెక్క రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి.
అల్లం చర్మకాంతికి దోహదం చెయ్యటంతో పాటు ఆహారం సంపూర్ణంగా జీర్ణం కావడా నికి ఉపయోగపడుతుంది.
ఎర్ర మిరియాలు రక్త నాళాల పనితీరుని మెరుగుపరుస్తాయి.
పసుపు పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.

**చల్లని నీళ్లు తాగండి**

నీళ్ల రుచి ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది. చల్లని నీళ్లు తాగటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేని వారు చల్లని నీళ్లు తాగితే మంచిది. చల్లని నీళ్లు తాగటం వల్ల శరీరంలోని కొన్ని క్యాలరీలు ఖర్చవుతాయి. ఈ పని చెయ్యటం అంత కష్టమైనదేం కాదు. ఒక గ్లాసు చల్లని నీళ్లు తాగితే 10 నుంచి 15 క్యాలరీలు ఖర్చు వుతాయి. బరువు తగ్గటానికి చల్లని ఆహారం తీసుకోవడాన్ని ఐస్ డైట్ అని కూడా అంటారు. చల్లని ఆహారం తీసుకోవడం వల్ల శరీరం వేడె క్కడానికి కొన్ని క్యాలరీలను ఖర్చు చేస్తుంది.

**కొంచెం నడుస్తూ**

ఇది చాలా ఈజీ పని. లంచ్ తర్వాత కొద్దిసేపు అలా ఎండలో నడవండి. ఇలా రోజూ చెయ్యటం వల్ల రక్త నాళాల పనితీరు మెరుగవ్వడమే కాకుండా.. మీ శరీరంలో వస్తున్న మార్పుని తక్కువ సమయంలోనే గుర్తుపడతారు.

**కళ్లని మోసం చెయ్యండి**

తక్కువ పదార్థాలు ఎక్కువ సేపు తినడం వల్ల మీరు ఈజీగా బరువు తగ్గుతారు. ఇది మీ కళ్లని.. పొట్టని మోసం చెయ్యటం ద్వారానే .. సాధ్యమవుతుంది. మీ పదార్థాలను చిన్న చిన్న పీసులుగా కట్ చేసుకోండి. వాటిని చిన్న ప్లేట్ల లో పెట్టుకుని తినండి.

వీటిని మర్చిపోండి

కొన్ని ఆహార పదార్థాలను విడిచిపెడితేనే మీ శరీ రానికి పట్టిన ఫ్యాటీ వదులుతుంది. ఇందుకు మీరు కొన్ని పదార్థాలను శాశ్వతంగా మర్చిపోతే మంచిది. ‘ఒక్క సారి ఊహించుకోండి... మీరు చాక్లెట్ ని తినడం మానెయ్యగలరా?”, చాక్లెట్ ను తొందరగా మర్చిపోవడం కష్టమే. అందుకే కొంచెం కొంచెం తినడం తగ్గిస్తూ వెళ్లండి. అలాగే స్వీట్స్ ని కూడా. శరీరానికి రోజుకు 500 క్యాలరీలు అవసరం. దీంతో పాటు వారానికి ఒక రోజు జీర్ణాశయానికి ప్లేట్ రెస్ట్ కావాలని న్యూట్రి షన్స్ అంటున్నారు. దీనికి తగ్గట్టుగా డైట్ ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

**తక్కువ క్యాలరీలు**

యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. భోజనానికి 15 నిమిషాల ముందు యాపిల్స్ తినడం వల్ల తక్కువ తింటారు. దీని వల్ల రోజు మొత్తంలో మీరు తీసుకునే ఆహారంలో దాదాపు 200 క్యాలరీల వరకు తగ్గుతాయి.

## నికితా శర్మ మిర్రర్ సెల్ఫీని చంపేసింది




# నానికి నచ్చిన తమిళ సినిమా ఏంటో తెలుసా?



నేచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ డ్రామా హిట్ ద థర్డ్ కేస్ . డా. శైలేలేష్ కొలను డైరెక్ట్ చేశాడు. హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్ ఇది. రెండు సినిమాలు పేరుకు తగ్గట్టే హిట్ కావడం, హిట్ 3లో నాని రూత్‌లెస్ కాప్‌గా నటించడంతో ఈ మూవీపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో సినిమా ఉంటుందని టీజర్, ట్రైలర్ నిరూపించాయి. అంటే కాకుండా నాని కూడా సినిమాపై భరోసా ఇవ్వడంతో హిట్ 3పై ప్రేక్షకుల్లో అంచనాలు తాజా స్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా రికార్డులు సృష్టిస్తోంది. ఇటీవలే ఇండియాలోనూ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి. ఇదిలా ఉంటే ఐదు భాషల్లో విడుదల కాబోతున్న ఈ మూవీ కోసం నాని తానే స్వయంగా రంగంలోకి దిగి ప్రమోషన్స్ హోరెత్తిస్తున్నారు. త్వరలో అమెరికాలో ప్రమోషన్స్ చేయనున్న నాని ఇప్పుడు హిట్ 3 ప్రమోషన్స్ కోసం చెన్నై వెళ్లారు. నానితోపాటు హీరోయిన్ శ్రీనిధిశెట్టి కూడా ప్రమోషన్స్ కోసం చెన్నై వెళ్లింది. అక్కడ ఇద్దరికి ఓ ప్రశ్న ఎదురైంది. రీసెంట్‌గా మీకు నచ్చిన తమిళ సినిమా ఏంటో చెప్పమని ఓ ప్రశ్న ఎదురైంది. శ్రీనిధిశెట్టి తనకు ఇటీవల విడుదలైన %-%రబ్బర్ పందు%-% అని ఠక్కున చెప్పేసింది. కానీ నాని మాత్రం తనకు భిన్నంగా సమాధానం చెప్పి ఆశ్చర్యపరిచాడు.

తమిళ సినిమాను మర్చిపో - మేయళగన్ -(తెలుగులో సత్యం సుందరం) ఈ దశాబ్దంలో నాకు నచ్చిన సినిమా. ఇదొక అపూర్వమైన సినిమా. ఈ సినిమా నన్నెంతగానో ఉక్కిరిబిక్కిరి చేసింది. దర్శకుడు ప్రేమ్‌కుమార్ మ్యాజిక్‌చేశాడు. మీరు సెట్‌లు నిర్మించవచ్చు.. 1000 కోట్లు ఖర్చు చేయవచ్చు. అదంతా ప్రశంసించదగ్గది, గౌరవించదగ్గది. కానీ -మేయళగన్ - మాత్రం ఓ స్వచ్ఛమైన మ్యాజిక్. ఈ సినిమాతో కార్తిపై చాలా గౌరవం ఏర్పడింది. అరవింద్‌స్వామి సర్, ప్రేమ్ ఈ మూవీతో మనకొక టైమ్ లెస్ క్లాసిక్‌ని అందించారు. సినిమా చూసిన తరువాత కార్తీకి ఫోన్ చేసి అభినందించాను. -మేయళగన్ - లాంటి సినిమా గురించి ఆలోచించినప్పుడు చాలా ఆనందం వేస్తుంది. సూర్య నిర్మించిన ఈ సినిమా ప్రశంసల వర్షం కురిపించింది. బాక్సాఫీస్ వద్ద కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది - అంటూ కార్తీ, అరవిందస్వామిల -మేయళగన్ -పై నాని ప్రశంసల వర్షం కురిపించడం విశేషం.



## ఇనాయ సుల్తానా సంప్రదాయ శోభ

# 2026 రెండు టార్గెట్ పెట్టిన నాని..?



టాలీవుడ్ సూపర్ ఫాం లో ఉన్న హీరోల్లో నాని టాప్ ప్లేస్ లో ఉన్నాడని చెప్పడంలో సందేహం లేదు. స్టార్స్ అంతా కూడా పాన్ ఇండియా సినిమాలతో అదరగొడుతుంటే నాని తన మార్కెట్ పరిధిలో సినిమాలు చేస్తూ వాటికి తగినట్టుగానే హిట్లు సూపర్ హిట్లు అందుకుంటూ సక్సెస్ మేనియా కొనసాగిస్తున్నాడు. రీసెంట్ గానే హిట్ 3 అంటూ వచ్చి నాని చేస్తున్న బాక్సాఫీస్ హంగామా తెలిసిందే. ఐతే హిట్ 3 ని కేవలం క్రైం థ్రిల్లర్ ఆడియన్స్ మాత్రమే కాకుండా కామన్ సినీ లవర్స్ కూడా చూశారు అంటే అది వల్లే అని చెప్పొచ్చు. అఫ్కోర్స్ కాస్త వైలెన్స్ పార్ట్ ఎక్కువ ఉన్నా అది జస్టిఫైడ్ అనేలా ఆడియన్స్ నుంచి థమ్స్ అప్ సంపాదించింది. ఐతే నాని నెక్స్ట్ సినిమాల మీద హిట్ 3 ఇంపాక్ట్ ఉంటుందని చెప్పొచ్చు. నాని నెక్స్ట్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా ఫస్ట్ స్టేట్మెంట్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించాడు. అంతేకాదు 2026 మార్చి రిలీజ్ అంటూ డేట్ కూడా లాక్ చేశాడు. నాని రిలీజ్ డేట్ అనౌన్స్ చేశాడు అంటే దాదాపు అనుకున్న డేట్ కి సినిమా వచ్చే అవకాశం ఉంది. అలా తన షెడ్యూల్ ప్లాన్ చేసుకుంటాడు. ఇక ప్యారడైజ్ తర్వాత నాని సుజిత్ డైరెక్షన్ లో చేయాల్సిన సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది. ఐతే ఆ సినిమా షూటింగ్ ఈ ఇయర్ లోనే మొదలు పెట్టే ఛాన్స్ ఉందట. ఐతే ఎప్పుడు స్టార్ట్ చేసినా 2026 చివరి కల్లా అది కూడా రిలీజ్ ఉండేలా నాని ప్లాన్ చేస్తున్నాడట. నాని సుజిత్ కాంబో సినిమా ఒక యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతుందని తెలుస్తుంది. ఈ రెండు సినిమాలతో నాని నెక్స్ట్ ఇయర్ తన ఫ్యాన్స్ అండ్ ఆడియన్స్ ని అలరించనున్నాడు. ప్యారడైజ్ ఎలాగు భారీ హైప్ తో వస్తుంది ఆ సినిమా నాని కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్ మాత్రమే కాదు నానికి హైయెస్ట్ కలెక్షన్స్ కూడా తెచ్చే ప్లాన్ లో ఉన్నాడు. ఇక సుజిత్ సినిమా విషయంలో ప్లానింగ్ ఏంటన్నది ఇంకా క్లారిటీ రాలేదు. మొత్తానికి నాని తన సినిమాలతో ఆడియన్స్ కి ఫుల్ ఎంటర్టైన్ అందించేందుకు రెడీ అవుతున్నాడు. మరి రాబోతున్న నాని సినిమాలు బాక్సాఫీస్ పై ఇంకెంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తాయన్నది చూడాలి.